ఎగ్జిబిషన్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

నాంపల్లిలోని ఎగ్జిబిషన్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్. – అబిడ్స్, జనవరి 16

గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

వినయ్‌భాస్కర్ భౌతికకాయానికి నివాళులర్పించిన ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, స్టేషన్ సిబ్బంది

వెంగళరావునగర్, జనవరి 16: విధి నిర్వహణలో ఓ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వినయ్ భాస్కర్(53) బుధవారం సాయంత్రం విధి నిర్వహణలో ఉండగా.. ఫిట్స్ వచ్చి కిందపడిపోయాడు. గమనించిన తోటి పోలీసు సిబ్బంది వెంటనే అతడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అర్ధరాత్రి మళ్లీ రెండోసారి గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. మృతుడు వినయ్ భాస్కర్‌ది ఏపీలోని బాపట్ల జిల్లా తెనాలి స్వస్థలం. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గురువారం ఉదయం దవాఖానకు చేరుకున్న ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డీఐ గోపాల్, ఇతర సిబ్బంది వినయ్ భాస్కర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సాయంగా కోఆపరేటివ్ సొసైటీ నుంచి రూ.50,000, అంత్యక్రియల కోసం డిపార్ట్‌మెంట్ తరపు నుంచి మరో రూ.30,000లను వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులకు ఇన్‌స్పెక్టర్ అందజేశారు.

సైబర్ నేరగాళ్ల కొత్తఎత్తులు

దొంగ ఖాతాల నుంచి ఆన్‌లైన్ కొనుగోళ్లు

లింకున్న ఖాతాలు ఫ్రీజ్ చేస్తున్న దర్యాప్తు సంస్థలు

ఇటు సామాన్యులకు.. అటు వ్యాపారులకు ముచ్చెమటలు పట్టిస్తున్న సైబర్స్

సిటీబ్యూరో, జనవరి 16(నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలో మోసాలకు తెరలేపుతూ ఆన్‌లైన్ వ్యాపారులను బెంబేలెత్తిస్తున్నారు. బాధితుల వద్ద కొట్టేసిన సొమ్మును ఈ-కామర్స్, ట్రావెల్ ఏజెంట్ల సైట్లకు మళ్లించి తమకు కావాల్సిన వస్తువులు, ఫ్లైట్ టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నారు. బాధితులు డిపాజిట్ చేసిన సొమ్ము ఏ ఖాతా నుంచి ఏ ఖాతాలోకి బదిలీ అయ్యిందనే విషయంపై పోలీసులు దర్యాప్తు జరిపినప్పుడు డిస్టినేషన్ ఖాతా రెగ్యులర్‌గా వ్యాపారం చేసే వారిదై ఉంటుంది. సైబర్ నేరగాళ్లకు చెందిన ప్రధాన బ్యాంకు ఖాతాలకు ఆయా వ్యాపారులకు సంబంధించిన ఖాతాకు లింక్ ఉండటంతో రెండు, మూడు, నాలుగు లేయర్లలో ఉండే వ్యాపారుల ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతున్నాయి. ఇలా సైబర్‌నేరగాళ్లు ఆన్‌లైన్ వ్యాపారులను కూడా హడలెత్తిస్తున్నారు. పోలీసులు బ్యాంకు ఖాతాలు లింక్ ఉండటంతో మేం ఫ్రీజ్ చేశామని, అది దొంగ సొత్తు అని, మీ ఖాతాకు నేరానికి సంబంధించిన సొమ్ము ఉన్నంత వరకు మీరు బాధ్యులే అవుతారని చెబుతున్నారు. దీంతో కొందరు వ్యాపారులు తమకు తెలియకుండా జరిగిందని, ఎంత సొమ్ము మా ఖాతాలో పడిందో ఆ సొమ్మును బాధితుడికి ఇచ్చేస్తామని, మా ఖాతాలు డ్రీఫీజ్ చేయాలంటూ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్న ఘటనలు ఉంటున్నాయి.

ఆన్‌లైన్ సైట్లే కీలకం...!

ఈ-కామర్స్, ట్రావెల్ ఏజెన్సీ తదితర ఆన్‌లైన్ వ్యాపారాలు నిర్వహించే సైట్లను సైబర్‌నేరగాళ్లు టార్గెట్ చేస్తున్నారు. వివిధ సైబర్ నేరాలలో బాధితులు డబ్బులు సైబర్‌నేరగాళ్లు సూచించే బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయడం ఆయా ఖాతాలకు నగదు బదిలీ చేయడం చేస్తుంటారు. ఇలా మొదటి ఖాతాలో పడే సొమ్మును విభజిస్తూ ఇతర ఖాతాల్లోకి బదిలీ చేస్తుంటారు. ఇలా బదిలీ చేసే క్రమంలో తమ టీమ్‌లకు అవసరమైన బల్క్ ఫ్లైట్ టిక్కెట్లు, ఈ -కామర్స్‌లో హోల్‌సేల్‌గా కొనుగోలు చేసే సమయంలో లక్షల్లో చెల్లింపులు ఉండటంతో ఆయా నేర ఖాతాల్లోకి బదిలీ చేస్తున్నారు. అయితే ఈ-కామర్స్ వ్యాపారులకు అది దొంగ సొమ్మా? కదా అనే విషయంపై పట్టింపు ఉండదు. తమ ఖాతాకు నగదు బదిలీ అయ్యిందా అంతే దానికి ప్రతిఫలంగా వస్తువు డెలివరీ చేయాలని తమ పనిలో నిమగ్నమవుతారు. ఇక్కడే కొన్ని సెక్యూరిటీ చెక్స్ పెట్టుకోవడంతో సైబర్‌నేరగాళ్ల ఖాతాతో లింకున్న అనుమానిత బ్యాంకు ఖాతాలను గుర్తించేందుకు వీలుంటుంది.



ఈ-కామర్స్ వెబ్‌సైట్లకు ఛాలెంజ్

సైబర్ నేరగాళ్లు ఈ-కామర్స్, ట్రావెల్ ఏజెన్సీ వెబ్‌సైట్లకు ఛాలెంజ్ విసురుతున్నారు. అంతా ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు జరుగుతున్న క్రమంలో కొనేవాడు ఉపయోగించిన బ్యాంకు ఖాతా నిజమైందా? దొంగదా? అని గుర్తించడం కష్టంగానే మారుతున్నది. దీంతో ఆన్‌లైన్ కొనుగోలు వ్యవహారాలలో మరింత సెక్యూరిటీని, ఖాతాదారుల నిర్ధారణకు సంబంధించిన ఆప్షన్స్ ఆయా సంస్థలు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందని సైబర్‌నిపుణులు పేర్కొంటున్నారు. సైబర్‌నేరగాళ్లు ఉచ్చులో చిక్కి ఇటు సామాన్యులు బాధితులవుతుండగా, అదే విధంగా వ్యాపారులు సైతం కొన్ని సందర్భాల్లో బాధితులుగా మారుతున్నారు.

స్క్రాప్ దుకాణాల్లో చోరీ.. నలుగురి రిమాండ్

రూ.7.64 లక్షల నగదు, టాటా ఏసీ ట్రాలీ వాహనం, టన్ను కాఫర్ వైర్ స్వాధీనం

జీడిమెట్ల, జనవరి 16: స్క్రాప్ దుకాణాల్లో తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడుతున్న నలుగురు నిందితులను జీడిమెట్ల, బాలానగర్ సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. గురువారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ కె.సురేశ్‌కుమార్, బాలానగర్ ఏసీపీ హన్మంతరావు, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్, డీఐ కనకయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజులతో కలిసి వివరాలను వెల్లడించారు. సుభాష్‌నగర్ డివిజన్ రాంరెడ్డినగర్‌లో గోపిరెడ్డి, బాలకృష్ణ అనే వ్యక్తి స్క్రాప్ గోదాం నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే బాలకృష్ణ ఈనెల 9వ తేదీన రాత్రి 8 గంటలకు గోదాం గేటుకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వెళ్లి చూసేసరికి గేటు గోదాం తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గోదాంలో ఉన్న రెండు క్వింటాళ్ల కాఫర్ వైర్‌తోపాటు లోపల ఉన్న టాటా ఏసీ ట్రాలీ వాహనం కనిపించలేదు. దీంతో బాలకృష్ణ జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సుమారు 150 సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం ఈ చోరీలకు పాల్పడింది కాలపత్తర్‌కు చెందిన సయ్యద్ ఫెరోజ్ (31), మహమ్మద్ అలాం(26), అస్లాం ఖాన్(42), రాజేంద్రనగర్‌కు చెందిన మహ్మద్ గఫూర్(46)గా గుర్తించారు. గురువారం ఉదయం వీరిని గాజులరామారం చౌరస్తాలో అనుమానంగా తిరుగుతుండగా.. అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్టేషన్‌కు తరలించి విచారించగా.. చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.7.64 లక్షల నగదు, ఒక టాటా ఏసీ ట్రాలీ వాహనం, ఒక టన్ను కాఫర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. వీరికి సహకరించిన మరో వ్యక్తి సోహెల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురిలో సయ్యద్ ఫెరోజ్‌పై 2011లో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో, మహ్మద్ అల్లాంపై 2023లో హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉన్నది. వీరిద్దరూ పాత నేరస్తులు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీసీఎస్ బాలానగర్, జీడిమెట్ల పోలీసులను డీసీపీ అభినందించారు.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ కె.సురేశ్‌కుమార్

అద్దెకున్న వ్యక్తికి మద్యం తాగించి.. ఓనర్ ఇంట్లో చోరీ

ఇద్దరు నిందితులు అరెస్టు

20 తులాల బంగారం, రూ.25లక్షల నగదు రికవరీ

ఆర్ట్ అసిస్టెంట్ ఇంట్లో చోరీ కేసు ఛేదించిన బంజారా హిల్స్ పోలీసులు

నిందితులు దాసరి రక్షక్‌రాజ్, తిరుమల్‌రెడ్డి

బంజారాహిల్స్, జనవరి 16: : ఫేస్‌బుక్‌లో పరిచయం అయిన వ్యక్తికి మద్యం తాగించి అతడు అద్దెకు ఉంటున్న ఇంట్లో చోరీకి పాల్పడిన ఓ పాతనేరస్తుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సినిమాల్లో ఆర్ట్ డైరెక్షన్ విభాగంలో అసిస్టెంట్‌గా పని చేస్తున్న వీర వెంకటరమణ ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈయన బిగ్‌బాస్ గేమ్ షోతోపాటు ఇటీవల విడుదలైన గేమ్ ఛేంజర్ సినిమాకు సెట్టింగ్ పనులు చేశాడు. కాగా, సంక్రాంతికి భార్య, కుటుంబసభ్యులతో కలిసి వెంకటరమణ రాజమండ్రి సమీపంలోని సొంతూరికి వెళ్లాడు. అయితే ఈనెల 13న అర్ధరాత్రి అతడి ఇంట్లో భారీ చోరీ జరిగింది. 20 తులాల బంగారం, రూ.25లక్షల నగదుతో పాటు ఇతర వస్తువులు చోరీ అయినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న క్రైం పోలీసులు రంగంలోకి దిగారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బషీర్ అహ్మద్ నేతృత్వంలో క్రైం సిబ్బంది స్థానికంగా ఉన్న సీసీ పుటేజీని పరిశీలించగా.. ఈనెల 13న రాత్రి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఇంట్లోకి వెళ్లినట్లు తేలింది. సుమారు రెండు గంటల తర్వాత బైక్‌పై ఓ వ్యక్తి వెళ్లిపోతున్న దృశ్యాలు కనిపించాయి. బైక్ మీద వచ్చిన వారిలో ఓ వ్యక్తిని వెంకటరమణ ఇంట్లో అద్దెకు ఉంటున్న తిరుమల్‌రెడ్డిగా గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. చోరీ వ్యవహారం బయటపడింది. చోరీ చేసిన వ్యక్తి రహ్మత్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్‌లో నివాసం ఉంటూ చెఫ్‌గా పనిచేస్తున్న దాసరి రక్షక్‌రాజ్(27) అనే పాతనేరస్తుడు అని తేలింది. స్వలింగ సంపర్కుడిగా ఉన్న రక్షక్‌రాజ్ ఫేస్‌బుక్ ద్వారా వెన్నపూస తిరుమల్‌రెడ్డి(49)ని ఇటీవల పరిచయం చేసుకున్నాడు. సినిమా షూటింగ్స్‌లో జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న తిరుమల్‌రెడ్డితో వాట్సాప్ చాటింగ్‌లో రక్షక్‌రాజ్ ఈనెల 13న సాయి వైస్ వద్ద కలుద్దామంటూ చెప్పాడు. ఇద్దరూ అక్కడ మద్యం సేవించి అనంతరం తిరుమల్‌రెడ్డి ఇంటున్న ఇంటికి వెళ్లి ఇద్దరూ పీకలదాకా మద్యం తాగారు. అనంతరం తిరుమల్‌రెడ్డి నిద్రలోకి జారుకోగా.. రక్షక్‌రాజ్ ఫస్ట్‌ఫ్లోర్‌లోని వెంకటరమణ ఇంటి తాళాలు పగులగొట్టి 20 తులాల బంగారం, రూ.25లక్షల నగదు చోరీ చేసి ఉడాయించాడు. ఈ మేరకు ప్రధాన నిందితుడు దాసరి రక్షక్‌రాజ్‌ను, అతడికి సహకరించిన తిరుమల్‌రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు చోరీ సొత్తును రికవరీ చేశారు.

సైబర్ నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

ఇక నుంచి రూ.1.5 లక్షల ఆర్థిక మోసాలపై స్థానిక ఠాణాల్లోనే కేసు

ఆపై మొత్తంలో జరిగిన మోసాలపైనే సైబర్‌క్రైమ్ ఠాణాలో దర్యాప్తు

సిటీబ్యూరో, జనవరి 16(నమస్తే తెలంగాణ): మా కంపెనీలో పెట్టుబడి పెడితే ఆరు నెలల్లోనే రెట్టింపు రాబడి వస్తుంది.. పార్ట్ టైమ్ జాబ్స్.. ఇంట్లో కూర్చునే ప్రతిరోజు రూ.10వేలు సంపాదించవచ్చు... మీ పేరు మీద డ్రగ్స్ పార్సిల్ వచ్చింది.. మిమ్మల్ని అరెస్టు చేస్తాం..ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు రాష్ట్రం గాని రాష్ట్రం, దేశం కాని దేశంలో ఉంటూ అమాయకులను నిలువుదోపిడీ చేస్తున్నారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలను నియంత్రించే దిశగా సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొన్ని కేసుల దర్యాప్తును స్థానిక పోలీసులకు అప్పగించారు. దీని వల్ల ప్రజలు ప్రతి చిన్నదానికీ కమిషనరేట్‌లోని సైబర్‌క్రైమ్ పోలీసుల వద్దకు పరుగు తీయాల్సిన పని ఉండదు. ఇంటికి దగ్గరలోని స్థానిక ఠాణాలోనే ఫిర్యాదు చేసుకుని పోలీసు సేవలు పొందవచ్చు.

ఇక నుంచి రూ.1.5లక్షల మోసాలపై స్థానిక ఠాణాలనే..

మొన్నటి వరకు సైబర్ నేరాల ద్వారా రూ.50వేల వరకు మోసపోతే మాత్రమే స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేసే అవకాశం ఉండేది. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసే అధికారం వారికి ఉండేది. అంతకన్నా ఎక్కువ మొత్తంలో ఆర్థిక మోసం జరిగితే కమిషనరేట్‌లోని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చేది. దీని వల్ల ప్రజలు కొంత ఇబ్బందులకు గురయ్యేవారు. దీనికి తోడు రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో పెట్టుకుని లక్షన్నర రూపాయల వరకు ఆర్థిక మోసాలకు గురైన బాధితులు ఇక నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్లలోనే ఫిర్యాదు చేయవచ్చు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి జారీ చేశారు. జనవరి నుంచి ఈ వెసులుబాటు ప్రజలకు అందుబాటులోకి వస్తుందని సీపీ తెలిపారు. దీని వల్ల సైబర్‌క్రైమ్ ఠాణాపై భారం తగ్గి, పెద్ద మొత్తంలో జరిగే మోసాలపై దృష్టి పెట్టే అవకాశాలు పెరుగుతాయని సీపీ తెలిపారు.

బాల కార్మికులతో పని చేయిస్తున్న యజమానులపై కేసు

ఘట్‌కేసర్, జనవరి 16: బాల కార్మికులతో పని చేయిస్తున్న నలుగురు యజమానులపై కేసు నమోదు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించి ఈడబ్ల్యూఎస్ కాలనీలోని రాజు మార్ట్‌లో పని చేస్తున్న బాలిక, కొండాపూర్‌లోని సిమెంట్ బ్రిక్స్ కంపెనీలో బాలుడు, శివారెడ్డి గూడలోని పాల్ సీలింగ్ షాప్‌లో బాలుడు, ఎన్ఎఫ్‌సీనగర్‌లో మేస్త్రీ వద్ద పని చేస్తున్న బాలురలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నలుగురు మైనర్లను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చగా.. వారిని షెల్టర్ హోమ్‌కు తరలించారు. మైనర్లను పని పెట్టుకున్న యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాదకద్రవ్యాలు విక్రయం.. యువకుల అరెస్టు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 16: కేపీహెచ్‌బీ కాలనీలో మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలోని విశ్వనాథ్ థియేటర్ సమీపంలో కొందరు మాదకద్రవ్యాలు (బ్రౌన్ షుగర్) విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పందంగా కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా... వారి వద్ద బ్రౌన్‌షుగర్ ప్యాకెట్లు లభించాయి. వారిలో మెదక్ జిల్లా బ్రాహ్మణపల్లికి చెందిన కలాలి నాని(25) మాంగల్యలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ.. ఎల్లమ్మబండలో నివసిస్తున్నాడు. జగద్గిరిగుట్టలోని బీరప్పనగర్‌కు చెందిన కుర్వ ప్రకాశ్(30) రాపిడో డ్రైవర్‌గా, జగద్గిరిగుట్టకు చెందిన నవీన్‌కుమార్(30) మొబైల్‌షాప్‌లో పనిచేస్తున్నారు. వీరు ముగ్గురు కలిసి ఎల్లమ్మబండకు చెందిన బండా వరుణ్ అనే వ్యక్తి వద్ద రూ.14వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించి... 2 గ్రాముల బ్రౌన్‌షుగర్‌ను కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ ముగ్గురిని అదుపులోని తీసుకుని 2 గ్రాముల బ్రౌన్‌షుగర్‌ను, ఒక బైక్‌ను, నాలుగు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

ఊరెళ్లొచ్చేసరికే ఇంట్లో చోరీ

21 తులాల బంగారం, రూ.5వేల నగదు అపహరణ

కుత్బుల్లాపూర్, జనవరి 16: సంక్రాంతి పండుగకు కుటుంబంతో కలిసి ఊరెళ్లి వచ్చేసరికి ఇంట్లో బీరువాలో ఉన్న 21 తులాల బంగారు ఆభరణాలతోపాటు రూ.5వేల నగదు అపహరణకు గురైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం... ఖమ్మం ప్రాంతానికి చెందిన శ్యామల ఉదయ్‌సాయిప్రసన్న తన కుటుంబంతో కలిసి నగరంలో ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ సుచిత్ర సమీపంలో విజయహోమ్స్ విల్లానంబర్ 10లో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. పండుగ సందర్భంగా తన కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 12న తన సొంతూరుకు వెళ్లాడు. కాగా, పండుగ అనంతరం తిరిగి గురువారం వచ్చి చూసేసరికి ఇంటికి ఉన్న కిటికి గ్రిల్స్ తొలగించి, బీరువా అంతా చిందరవందరగా పడేసి ఉన్నది. దీంతో బీరువాలో చూడగా.. 21 తులాల బంగారు ఆభరణాలు, రూ.5వేల నగదు కన్పించలేదు. దీంతో బాధితుడు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మంత్రి పొన్నాల ఇంట్లో చోరీ

బంజారాహిల్స్, జనవరి 16: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నం.92లో నివాసం ఉంటున్న పొన్నాల లక్ష్మయ్య సతీమణి అరుణాదేవితో కలిసి ఈనెల 10న సమీపంలోని టీటీడీ ఆలయానికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చారు. గుడి నుంచి వచ్చాక కాసేపటికి అరుణాదేవి బయటకు వెళ్లి మళ్లీ సాయంత్రం వచ్చింది. మరుసటిరోజు ఉదయం నిద్రలేచిన అరుణాదేవికి బెడ్‌రూమ్ తలుపులు తెరిచి ఉన్న విషయం కనిపించింది. బెడ్‌రూమ్‌లోని అల్మారాలో ఉండాల్సిన రూ.1.5లక్షల నగదు, బంగారు గాజులు, నెక్లెస్‌లు, ఇతర ఆభరణాలు మాయమయినట్లు తేలింది. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలింపు చేపట్టారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.

ఎగ్జిబిషన్‌లో మొరాయించిన అమ్యూజ్‌మెంట్ రేంజర్

అబిడ్స్, జనవరి16 : ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన అమ్యూజ్‌మెంట్ రేంజర్ గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ప్రారంభమైన కొద్దిసేపటికే గాలిలోకి వెళ్లి మొరాయించింది. దీంతో దాంట్లో కూర్చున్న సందర్శకులు హాహాకారాలు చేయడంతో ఎగ్జిబిషన్ అంతా భయాందోళనకు గురైంది. అక్కడికి వచ్చిన సందర్శకులు ఏమైందోనని తీవ్ర ఆందోళన చెందారు. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రేంజర్ యంత్రంలోని బేరింగ్‌లు మరమ్మతులకు రావడంతో ఇలా జరిగిందని, రేంజర్‌లో కూర్చున్న వారిని కిందకు దింపామని తెలిపారు. అయితే వేలాది మంది పాల్గొనే ఎగ్జిబిషన్‌లో ఇలాంటి నాణ్యతలేని యంత్రాలు ఊపయోగించడం ప్రమాదకరమని, ఇలాంటి నిర్వాహకులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని సందర్శకులు కోరారు.

ఎగ్జిబిషన్‌లో ఆగిపోయిన అమ్యూజ్‌మెంట్ రేంజర్

సాంబార్ రైస్‌లో పురుగులు

సీజ్ చేసిన జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు

అమీర్‌పేట్, జనవరి 16: సాంబార్ రైస్‌లో పురుగులు కనిపించిన సంఘటన బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో కొనసాగుతున్న మినర్వా హోటల్‌లో వెలుగు చూసింది. నగరానికి చెందిన జీ.ఎస్.రాణా గురువారం మధ్యాహ్నం మినర్వా హోటల్‌కు తన సోదరుడితో కలిసి వెళ్లి, ప్లేట్ ఇడ్లీ, ఓ సాంబార్ రైస్ ఆర్డర్ చేశారు. కొద్ది సేపట్లోనే సాంబార్ రైస్ టేబుల్ పైకి రావడంతో రాణా తన భోజనాన్ని మొదలుపెట్టాడు. కాసేపటికే తాను తింటున్న సాంబార్ రైస్‌లో పురుగులు కనిపించడంతో ఖంగుతిన్న రాణా వెంటనే హోటల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాడు. హోటల్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు రాణా ఆర్డర్ చేసిన ఆహారాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జీఎస్.రాణా మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక భవన్ ఆవరణలో కొనసాగుతున్న హోటల్ కస్టమర్ల ఆరోగ్య భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదని, దేశవ్యాప్తంగా పర్యాటకులు వచ్చి పోతుండే ప్రదేశంలో ఇటువంటి ఆహార నాణ్యతా లోపాలు తలెత్తడం దురదృష్టకరమన్నారు.



సాంబార్ రైస్‌లో పురుగు

ఆహారాన్ని సీజ్ చేస్తున్న జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326937

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్స్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

PLOT FOR SALE

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో